# పెద్దమనసు

కె. ఛాయారమణ

ఎండ చురుక్కుమని తగలగానే మెలకువ వచ్చింది ఇందిరకి. గతుక్కుమనిలేచి కూచుంది మంచం మీద.

గడియారం ఎనిమిది గంటలు చూపిస్తోంది.

"ఇంతసేపు నిద్రపోయిందా తను?" రాత్రి ఒక్కక్షణం కూడా కంటిమీద కునుకులేదు.

మనస్సంతా చికాకుగా వుంది.

బాబిగాడు పక్కంతా పాడుచేసి అందులోనే నిద్రపోతున్నాడు. "వీడికి కూడా ఇవాళ తెలివిరానట్టుంది!" అనుకుని వాణ్ణి తీసుకుని బాత్‌రూమ్ వైపుగా నడిచింది ఇందిర.

ముందు కాలువ దగ్గర రాత్రి వేసిన కంచాలు గిన్నెలు అలాగే వున్నాయి. "ఈ రాణీగారు దయచేసినట్టులేదు!" అనుకుంది పనిమనిషి సీతాల్ని గురించి తలుచుకుంటూ.

సీతాలు రోజూ తెల్లారగట్ల నాలుగు గంటలకే వచ్చి గిన్నెలుతోమి వెళ్తుంది. తనకి హాయిగా వుంటుంది.

"కాని ఈ రోజు.....?"

చల్లని నీళ్ళు ఒంటిమీద పడగానే "కయ్"! మని ఏడ్చాడు బాబిగాడు.

"నోర్మూయ్! వెధవాయ్!" అంటూ వాడి వీపుమీద రెండు చరించింది ఇందిర.

వాడు ఏడుపు స్థాయి పెంచాడు.

"ఇంక ఆయనగారు దిగుతారు! వస్తూనే చిందులు తొక్కుతారు! ఈ పనులన్నీ ఎప్పుడు తెములుతాయో?"

కాఫీ కలుపుకు తాగి గిన్నెలు ముందరేసుకుని కూచుంది.

"బాబిగాడు పాడు చేసిన గుడ్డలన్నీ ఉతకాలి కుక్కర్ ఎక్కించాలి!" "భగవాన్!" అప్పుడే బారెడు పొద్దెక్కింది."

"దీనికెంత పొగరు!" విలాసాలు చిత్తగిస్తోంది విలాసాలు!" ఫస్టు తారీకు రాకముందే జీతానికి రడీ! కాని పనిమాత్రం చెయ్యాలని వుండదు. అయినా తన తెలివితక్కువతనంకాని, అది పనిమనిషేమిటి? మహారాణి?" అనుకుంది నుదుట పట్టిన చెమటని పైటతో తుడుచుకుంటూ.

బాబిగాడు పాలుతాగి మురికిలో ఆడుకుంటున్నాడు. "వీడికింకా తలస్నానం చేయించాలి! దీనికేం పొయ్యేకాలమో?" పని ఎగ్గొట్టింది.

గిన్నెలు కడిగి లోపలపెడుతూవుంటే వచ్చాడు భర్త ప్రసాద్. "ఏమోయ్ ఇందూ వంట రెడియేనా! ఆఫీసుకి వేగం వెళ్ళాలి! అసలే ఆఫీసర్ యముడు! అందునా క్యాంప్ విశేషాలు అన్నీ క్షణాలలో తెలియచెయ్యకపోతే ఊరుకోడు!" అన్నాడు టవల్ భుజంమీద వేసుకుని బాత్‌రూమ్‌వైపు నడుస్తూ.

కోపం ద్విగుణీకృతమయ్యింది ఇందిరకి. మరోసారి సీతాలుమీద విరుచుకుపడింది.

"తనేం లోటుచేసింది దానికి!" భర్తకన్నా ముందు దానికే కాఫీపోసేది!" తన చేతిఖర్చుకి వుంచుకున్న డబ్బులు కూడా నెలాఖరు ముందర దాని ముఖాన్నే కొట్టేది! కాని దానికి విశ్వాసం ఏది!

"వాణ్ణి చూస్తున్నావా ఎంత దర్జీగా తయారయ్యాడో? ఎక్కడున్నావు?" గట్టిగా అరిచాడు ప్రసాద్.

"ఆవిడగారు దయచెయ్యలేదు!" పనులు తెమిలిఛావలేదు!" "మీరూ వెళ్ళి హొటల్‌లో భోంచెయ్యండి!" అంది ఇందిర విసురుగా.

"ఏమిటా పొగరు!" ఇంతసేపు ఏంచేస్తున్నావు?" పని మనుషులు కూడా మనుషులే!" వాళ్ళకి కూడా బాధలు వుంటాయి!" అన్నాడు ప్రసాదు. భార్యని కసురుతూ.

"అవున్లెండి!" ఇంట్లో భార్యకన్న ఆ పని మనిషే ఎక్కువ!" సినిమాలూ షికార్లూ చిత్తగించటానికి లేని బాధలు పని చెయ్యడానికి వచ్చాయా?" అయినా దాన్నని ఏం ఫలితం!" మీ దివాసా దానికి ఎక్కువయ్యింది" పక్కవాడు పాడి గేదంటే .ఇంటి వాడు గొడ్డు గేదన్నాడంట" అలా వుంది మీ వరస. అయినా నా అదృష్టం!" అని సణుక్కుంటూ మురికిలో వున్న బాబిగాణ్ణి లేపి ఎత్తుకుంది.

ఇంతలో భర్త స్కూటర్ స్టార్ట్‌చేసిన శబ్దం వినిపించింది. ఇందిర మనస్సు చివుక్కుమంది.



ఏనాడూ భర్త తిండి తినకుండా ఆఫీసుకి వెళ్ళలేదు. కాని ఈ రోజు.... ఈ సితాలు మూలంగా.

క్రితంరోజు జరిగిన సంఘటన ఆమె మనస్సులో మెదిలి కోపం ఉవ్వెత్తున పొంగింది. హృదయం దహించుకుపోతోంది.

ఆఫీసు పని మీద భర్త ప్రసాద్ నాలుగు రోజులు కేంప్ కెళ్ళాడు. ఏమీ తోచటంలేదు. ఎదురింటి రమణి సినిమా కెళ్దాం ఇందిరా వస్తారా?" అంది.

తనకి బోర్‌గా వుంది. సరేనంది.

సినిమా పెద్ద రష్‌గాలేదు. రెండవ తరగతి టికెట్ తీసుకున్నారు. తాను రమణి. మగవాళ్ళతో బయలుదేరితే ఎలాగూ ఖర్చుతప్పదు!" "తాము కూడా ఖర్చు చేస్తే ఎలా?"

సినిమా జరుగుతోంది.

ఇంటర్‌వెల్‌లో వెనుక తిరిగి చూసింది. ఒక్కసారి త్రుళ్ళి పడింది సితాలు దాని మొగుడు, రిక్షా రంగడు వాళ్ళ గుంటడు మంకుగాడు ఫస్టుక్లాసులో కూచుని వున్నారు.

తలకొట్టేసినట్లయ్యింది ఇందిరకి. మరి సినిమా చూడాలనిపించలేదు. పదేపదే సితాలు రూపం గుర్తు వస్తోంది. తెల్లపూవులున్న నీలిరంగు పాలిస్టర్ చీర, నీలిరంగు జాకెట్టు, తలలో చేమంతులు, నుదుట పెద్ద తిలకం బొట్టు "దీని సోకుమాడ! దీని ముచ్చట్లు మురిగిపోను, దీనికొవ్వు కరిగిపోను!" ఈ తిట్లన్నీ ఇందిర అంతరాంతరాలలో సయ్యాటలాడేయి.

ఒక్క ఉదుటున లేచి సినిమాహాలు నుంచి బైటికి వచ్చింది. ఇందిర. ఈ వింత ప్రవర్తనకి విస్తుపోయింది రమణి తనుకూడా ఇందిర ననుసరించక తప్పలేదు.

"మా అన్నయ్యగారు గుర్తుకొచ్చారా ఇందిరా?" హాస్యంగా అంది రమణి.

"అన్నయ్యగారుకాదు. పాడుకాదు!" తలనొప్పిగా వుంది! పదవెళ్దాం!" అంటూ రిక్షాపిల్చింది ఇందిర.

రెండు రోజులు దొర్లాయి. సితాలు జాడలేదు. "దీనికేమయ్యింది?" నెలకి పాతిక రూపాయలు తీసుకుంటోంది!" కొంచెమైన విశ్వాసం, భయం భక్తి లేదు లేవు!" గిన్నెలు తోమితోమి తన చేతులు అరిగిపోతున్నాయి. బట్టలు ఉతికి ఉతికి జబ్బలు పులిసిపోతున్నాయి." ఇది ఎప్పుడు తగలపడుతుందో?"

"హవ్వ!" తాముకూడా హైక్లాసులో కూచోలేరు!" దీనికెంత తలబిరుసు కొంపతీసి ఆ రిక్షారంగడికి కాని ఏ లాటరీ అయినా దొరకలేదుకదా! లేకపోతే ఎవడి పర్సు అయినా దొంగిలించలేదుకదా!" కందిరీగల్లా బుర్ర దొలిచేస్తున్నాయి ఆలోచనలు.

"ఏమోయ్ నువ్వు కూడా ఏదైనా ఉద్యోగం చెయ్యరాదూ?" చన్నీళ్ళకి వేన్నీళ్ళులా తోడువుంటుంది!" అన్నాడు ప్రసాద్ ఎన్నో సార్లు.

కాని తనకు ఇష్టంలేదు. తను ఉద్యోగం మీద వీధిలోకి వెళ్తే బాబిగాడు పాడైపోతాడు. "ఉన్న ఒక్కగానొక్క బిడ్డ ఏమైనా అయితే?"

సన్నని నీటితెర మెరిసింది ఇందిర కన్నులలో

బాబిగాడు పుట్టినప్పుడు తనకి చాలా ఇబ్బంది కలిగింది. అందుచేత ఆపరేషన్ చేసి బిడ్డని బైటికి తీశారు. మరలా బిడ్డపుడితే తల్లి ప్రాణానికి నష్టం అన్నారు డాక్టర్లు. మరిబిడ్డలు కలగకుండా ఆపరేషన్ చెయ్యమన్నారు ప్రసాద్.

"అమ్మో!" బాబిగాడిని వదిలి ఒక్కక్షణం కూడా తాను ఉండగలదా?

పోనీ సితాలుకి మరికొంచెం జీతం హెచ్చువేసి బాబిగాణ్ణి చూడమనరాదోయ్!"

"చాల్లెండి సంబడం!" అంది నిరసనగా.

భర్త జీతం వెయ్యిరూపాయలు. అదే సరిపోవడంలేదు తమకి. ఇంటి అద్దె, పాలు, కూరలు, మందులు అన్నీ అందులోనే సరిపోవాలి. ఈ సమయంలో తను ఉద్యోగం చెయ్యటం ఎంతైనా అవసరం! కాని "సితాల్లాంటిదాన్ని నమ్మి బిడ్డని ఎలా అప్పగిస్తుంది?"

నాలుగు రోజుల తరువాత వచ్చింది సితాలు. దాని మొహం దీనంగావుంది. నేత్రాలు అశ్రువులను స్రవిస్తున్నాయి.

"ఏమే ఇన్నాళ్ళూ ఎక్కడ చచ్చావు? కర్కశంగా ప్రశ్నించింది ఇందిర.

"గుంటడికి ఒంట్లో సుకం నేదండమ్మగోరూ!" మూసిన కన్ను తెరవటంలేదండి!" అంది అదురుతున్న పెదవులతో.

"సినిమాలు షికార్లు చిత్తగించిన నాడు లేదా నీగుంటడికి ఒంట్లో రోగం? ఛో ఛో ఈ గుమ్మంలో అడుగుపెట్టకు!" అంది ఇందిర విసురుగా.

మౌనంగా గిన్నెలు తోమి కడగసాగింది. ఇందిర అలా సాధిస్తూనే వుంది.

పనిపూర్తి చేసుకుని స్తంభం చాటుగా నిలుచుంది సితాలు.

ఏమే ఎందుకు నిలుచున్నావు? వెధవ నటనలూ నువ్వును! ఛో ఛో! అంది ఊలుతో బాబిగాడికి స్వెట్టర్ అల్లుతున్న ఇందిర. ఇప్పటినించి అల్లుతేనేగాని చలికాలం నాటికి తయారుకాదు.

"అమ్మగారూ!" నెమ్మదిగా పిలిచింది సితాలు.

"ఏం ఎందుకు?" అన్నట్టు చూసింది ఇందిర.

"గుంటడికి ఒంట్లో బాగానేదు! ఓ యాభై రూపాయలుంటే ఇప్పించండమ్మగారు!" అంది నసుగుతూ.

"ఏమిటి యాభై రూపాయలు కావాలా?" "మరో నాలుగు సినిమాలు కెళ్ళు!" మరో పది పాలిష్టరు చీరలు కొనుక్కో!" అప్పుడు గుంటడి జబ్బు తగ్గుతుంది!" నా యాభై రూపాయలతో నీకేమిటి పని?" నువ్వు మహా రాణివి!" అంది ఇందిర వెటకారంగా.

"ఇవాళ అమ్మగారెందుకో కోపంగా వున్నారు!" అనుకుని వెనుతిరిగింది సితాలు.

నాలుగు రోజుల క్రితం జరిగిన సంఘటన దానికి గుర్తొచ్చింది.

సింగపూర్ నుంచి రంగడి తమ్ముడొచ్చాడు. వాడు అక్కడ ఏదో మంచి ఉద్యోగమే చేస్తున్నాడు.

"ఒరే ఒదినమ్మ ఈ కోక నీ సెల్లెమ్మ నీకిమ్మన్నాది!"

అంటూ ఓ మంచి నీలిరంగు పాలిష్టరు చీర ఇచ్చాడు "ఈయాల మనందరం సినిమాకి ఎళ్దాం!" అని హైక్లాసు టిక్కెట్టుకి తీసుకెళ్లిండు!" ఐసులు కొనిచ్చిండు!" పాలకోవా కొన్నాడు! రెండ్రోజులు సరదాగా గడిచిపోయాయి.

అతడు సింగపూరెల్లిపోనాడు.

అతడున్నాళ్ళూ తను పనోళ్ళకెళ్ళలేదు. రంగడు తెచ్చిన మాంసాలు చేపలు వండి పెట్టిందది మరిదికి.

తరువాత ఉన్నట్టుండి మంకుగాడికి వాంతులు, విరోచనాలు పట్టుకున్నాయి. రంగడు ఊళ్ళోలేడు, చేతిలో డబ్బుల్లేవు. ధరమాసపత్రి మీద తనకి నమ్మకంలేదు.


"భగవంతుడా ఇప్పుడెట్టా?"

విలవిలలాడిపోయింది సితాలు.

ఎవర్నడిగినా డబ్బులు పుట్టలేదు. ఉస్సురని నిట్టూర్చి మంకుగాడు మంచం దగ్గర కూలబడింది సితాలు.

సితాలు వెళ్ళిపోయిన తరువాత అనుకుంది ఇందిర "పని వాళ్ళకు ఈ విధంగా కట్టుండాలి! డబ్బులు కావాలని వచ్చినప్పుడు తను గుర్తుకొస్తుంది వీళ్ళకి! మింగడానికి మెతుకులు లేకపోయినా సోకులకు లోటులేదు.

సితాల్ని చూస్తూ వుంటే తనలో కోపం ఉవ్వెత్తున లేస్తోంది. "నిజానికి తన దగ్గర



# పెద్ద మనసు

డబ్బులేకకాదు!" దాని పొగరు అణచడానికే లేదంది 'నాలుగు రోజుల క్రితం అన్నయ్యవచ్చి చిరకొనుక్కోమని రెండు వందలు ఇచ్చాడు అది తన పెట్లో భద్రంగా వున్నాయి.' కాని తను ఇవ్వలేదు

"ఏం పని మనుషులు మాత్రం మనుషులుకారా?" భర్త వేసిన ప్రశ్న అంతరాంతరాలలో ఘోషపెట్టింది

సితాలు లాంటి వాళ్ళకి కోర్కెలన్ని తీరుస్తూ కూచుంటే, తరువాత వాళ్ళు నెత్తికి ఎక్కుతారు! అందుచేత ఎక్కడుంచవలసిన వాళ్ళని అక్కడే వుంచాలి!" గర్వరేఖ తళుక్కున మెరిసింది ఇందిర ముఖంలో.

మళ్ళా సితాలు పనిలోకి రావటంలేదు "డబ్బులివ్వలేదన్న కోపం కాబోలు ఈవిడ అలకలు తీర్చడానికి ఎవరు సిద్ధంగా వున్నారు?" అనుకుంది స్వగతంగా

"ఏం ఇందిరా పని మనిషి రావటంలేదా?" అంటూ ప్రశ్నించింది రమణి.

"దాని కొడుక్కి రోగం ముంచుకొచ్చిందట' డబ్బుల కోసం వచ్చింది! మళ్ళా ఫికర్‌లేదు' అయినా చిన్నపిల్లవాడికి అడ్డమైన గడ్డి మేపితే రోగాలు రొచ్చులు రాకుండా వుంటాయా?"

'ఆ రిక్షా రంగడు లేడూ? నాలుగు డబ్బులు సంపాదించినట్లున్నాడు' ఇది కులుకుతోంది సినిమాలూ షికార్లూ అంటూ' పని మనిషికి వుండాల్సిన లక్షణాలు వున్నాయా రమణీ దానికి??" సితాలు మిదున్న కోపం అంతా వెళ్ళగక్కింది

వింటూ పోయింది రమణి

ఇదివరకు ఎన్నోసార్లు ఇందిర అనటం తను వింది 'నిజంగా సితాలు వుండటం వెతే నేను హాయిగా వున్నాను రమణీ!" అన్ని పనులూ చక్కగా చేసుకుపోతోంది!' దొంగబుద్ధి అన్నది మచ్చుకి కూడాలేదు!" నీతి నిజాయితి గలది' అని కాని ఇలా ఎందుకు ఇపుడు ప్రవర్తిస్తున్నది.?"

ఇందిర బి.ఎ పాసైంది నిజానికి ఏ ఉద్యోగమైనా రాకమానదు ఆ మధ్య ఒక కాన్వెంటు వాళ్ళు నాలుగువందల రూపాయలు ఇస్తాం ఉద్యోగంలో చేరమన్నారు' ఆ ఉద్యోగం సంగతి రమణి చెప్పింది

'ఇందిరాచక్కగా ఉద్యోగంలో చేరరాదూ?" నాకు ఎలాగూ చదువురాదు!" ఎదుటి వాళ్ళని చూసైనా సరదా పడదామని'

కాని తను అందుకు అంగికరిచలేదు 'తను ఉద్యోగానికి వెళ్తే బాబిగాణ్ని ఎవరు చూస్తారు?"

"వచ్చిన ఉద్యోగాన్ని చేజేతులా వదులుకున్నావు' అసలు ఈ కాలంలో ఉద్యోగాలు దొరుకుతున్నాయా?' అంటూ కోపగించుకున్నాడు ప్రసాద్

రోజులు దొర్లుతున్నాయి సితాలు రాలేదు 'సితాలు పని మానేసిందా?" గతుక్కుమంది ఇందిర

సితాలు పని మానేస్తే తను ఇంటిపని అంతా చేసుకోగలదా?" పైగా అంత నమ్మకమైన పనిమనిషి మళ్ళా దొరుకుతుందా?" ఆలోచనల మీద ఆలోచనలు సాగిపోతున్నాయి ఇంధిరలో.

ఈ సారి అది వస్తే మెత్తపడకూడదు!" జీతం తగ్గిస్తానని బెదిరించాలి!" అది లేకపోతే తనకి జరగదనుకుంటుంది!" మరో వక్రభావం అంతలోనే చోటు చేసుకుంది ఆమెలో.

ఆ సాయంత్రం కనుచీకటి పడుతూ వుండె వచ్చింది సితాలు

బాబిగాణ్ణి ఎత్తుకుని వీధిలో నిలబడిన ఇందిర గయ్యిమని లేచింది. 'ఏమే ఇన్నాళ్ళకి ఈ ఇల్లు కనిపించిందా?' ఇలా చేస్తే మేం ఇచ్చిన డబ్బులు నీకు అరుగుతున్నాయా?" అని.

సితాలు మౌనంగా నిలుచుంది. దాని ముఖంలో దైన్యం గూడుకట్టుకుని వుంది చూపులు శూన్యంలోకి గుచ్చుకు పోతున్నాయి పెదవులు పొడారి ఎండ బీటలు వారివున్నాయి. ఎన్నాళ్ళబట్టో తిండిలేని దానిలా నీరసించి వుంది

ఏమే ఇన్నాళ్ళూ ఏం రాచకార్యం వెలగ బెడుతున్నావ్? అంది సీతాల్ని నిరసనగా చూస్తూ.

బిడ్డపోనాడు అమ్మగోరూ!' చేతుల్లో ముఖం దాచుకుంది సితాలు.

మంకుగాడు పోయాడా?' నమ్మలేనట్లు ప్రశ్నించింది ఇందిర.

"అవునండమ్మగోరూ!" మా మావ ఊళ్ళోలేడు!" అడి సెల్లెలికి ఒంట్లో సుకం నేదంటె సూడ్డానికెళ్ళిండు!" 'ఇంతలో ఈడికి రోగం ముంచేసినాది. మా యీదిలో వున్న డాకిటేరు యాభై రూపాయలు ఇస్తేగాని సూది మందెయ్యనన్నాడు!' వోర్నడిగినా డబ్బుల్లేవన్నారు' గుంటడిని ఓ రోజుకల్లా తీసుకుని పోయినాడు' నానేటి సేతునండమ్మగోరూ!" వెక్కి వెక్కి ఏడిచింది సితాలు.

ఇందిర హృదయం ద్రవించింది."ఎంత పని జరిగింది? తను ఆ రోజు యాభై రూపాయలు ఇచ్చివుంటే? .. అంతలోనే సర్ది చెప్పుకుంది. తనేం ఆయుర్దాయానికి కర్తా? యాభై రపాయలు ఇస్తే మాత్రం వాడు బ్రతుకుతాడన్న గ్యారంటీ ఏమిటి?"

రోజులు దొర్లిపోతున్నాయి.

సితాలు పని చెసుకుపోతోంది. మునపట్లా సరదాగా గడపలేక పోతోంది. ప్రతి క్షణం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది.

సితాలుకి కూడా మరి పిల్లలు కలగరు. "దానిది తనలాంటి కోసే!"

బాబిగాడి పనులు సితాలు చేయడం ఇందిరకి సుతారం ఇష్టంలేదు.

బిడ్డను పోగొట్టుకున్న తల్లి, తన బిడ్డని చూసి ఓర్వలేదు!" అందుచేత సాధ్యమైనంత వరకు బాబిగాణ్ణి దాని దగ్గరికి వెళ్ళకుండా కాపాడుతోంది

'ఒసే సితాలు వాడి పనులు నేను చూస్తాను' కాని నువ్వు మిగిలినపనులు చూసుకో!" అంటూ వాణ్ణి ఎత్తుకుని లోపలికి తీసుకుపోతుంది.

విచిత్రంగా చూస్తుంది సితాలు.

'ఏమే ఎక్కడ తగలడ్డావు? బాబిగాడికి స్నానం చెయించవా? అని కేకలేసె అమ్మగోరు ఎందుకిలా మారిపోయారు?'

అదే అంది రంగడితో, మావా బిడ్డ పోనాడు' పోని ఏ బిడ్డలనన్నా చూసి అణ్ణి మర్సిపోదామంటే, ఆ ఇందిరమ్మగారు తన బిడ్డ నసలు ముట్టుకోనివ్వడమే లేదు!" అంది వాడి వళ్లో తల పెట్టుకు విలపిస్తూ.

"నెగే సితాలూ! బగమంతుడు మనకి అన్యాయం సేసేడే! అంటూ సితాల్ని ఓదార్చేడు రంగడు.

సితాలు నిర్లిప్తంగా పనులు చేసుకుపోతోంది. "జీవితం దానికి నేర్పిన పాఠం చాలా గొప్పది!"


బాబిగాణ్ణి చూస్తూ వుంటే దాని తల్లి మనస్సు ఆ బాబుని ఓసారి ఎత్తుకోవాలని ఉవ్విళ్ళూరుతూ వుంటుంది కాని .. తను ఆ పని చెయ్యలేకపోతోంది.

అమ్మగారు తనని కాల్చేలా చూస్తుంది.

ఆ రోజు బాబు గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. అమ్మగారు ఎక్కడా కనుపించలేదు.

సితాలు గిన్నె తోముతున్నదల్లా వచ్చి బాబుని తీసి ఎత్తుకుంది. పది నెలల బాబు ముద్దుగా బొద్దుగా వున్నాడు.

సితాలు పాలు చేపుకి వచ్చాయి. బిడ్డని పోగొట్టుకున్న తల్లి ... మనస్సు విల విలలాడింది.



పాలతో ఎక్కిళ్ళు తగ్గిపోయింది

భగవంతుడా! సీతాలు కన్నుల నుండి నీళ్ళు జలజలరాలాయి బాబు ఏడుపు మానలేదు

వాణ్ని ఒళ్ళో వేసుకుంది హాయిగా పాలు తాగుతున్నాడు బాబిగాడు

ఇంతలో ఎక్కడ నుంచి వచ్చిందో ఇందిర సీతాలు! అంటూ ఆడ పులిలా గర్జించింది

ఉలిక్కిపడి బాబిగాడిని వదిలేసింది సీతాలు

ఒసే ముండనష్టపుదానా! వాణ్ని ఎవరు ముట్టుకోమన్నారు నిన్ను! బిడ్డను పోగొట్టుకున్న దానివి! నా బిడ్డని తాకితే నీ శని అంటుకుంటుంది! ఇంకెప్పుడైన నా బిడ్డని ముట్టుకుంటే ఊరుకోనేది లేదు! తెలుసా? అంటూ బాబిగాడినిదాని దగ్గర నుంచి లాక్కుని లోపలికి పోయింది

సీతాలు మనస్సు చివుక్కుమంది

మరోసారి రంగడిని చుట్టుకుని బావురుమని ఏడ్చింది

ఎందుకే సీతాలూ! ఏ అనాధ బిడ్డనైనా తెచ్చుకొని పెంచుకుందాం! అంటూ ఓదార్చేవాడు

రోజులుదొర్లిపోతున్నాయి బాబిగాడిని సీతాలు దగ్గరగా వెళ్ళకుండా కాపాడుతోంది ఇందిర

ఇదిగో రమణి తన బిడ్డని పోగొట్టుకున్న సీతాలు నా బిడ్డని చూసి ఓర్వలేక పోతోంది! అందుకే దాని చాయలకు కూడా వెళ్ళనివ్వడం లేదు బాబిగాణ్ని! అంటోంది ఇందిర ఓ రోజు

ఈ మాటలన్నీ విన్నాడు ప్రసాద్ తరువాత భార్యతో అన్నాడు

చూడు ఇందిరా! సీతాలు బిడ్డని పోగొట్టుకున్న దుఃఖంతో కృంగి కృశించిపోతోంది! అసలే కుమిలిపోతున్న ఆమెని ఇంకా నువ్వు బాధించడం అంత మంచిదికాదు! బాబిగాడి పనులన్నీ సీతాన్నే చూడమను! ఈ విధంగానైనా ఆమె మనస్సుకి కాస్త ఊరట కల్గుతుంది సాటి ఆడదానిగా ఎదుటి వ్యక్తి పై సానుభూతి చూపించడమే నీ కర్తవ్యం లేకపోతే నీ చదువుకి ఏ మాత్రం సార్థక్యం వుండదు! అని

ఈ మాటలన్నీ పెడచెవినపెట్టింది ఇందిర

# పెద్ద మనసు

బాబిగాడు బాగా అల్లరి నేర్చాడు వాడి చేష్టలన్నీ చూసి మురిసిపోతున్నారు ఇందిరా ప్రసాద్‌లు

దూరం నుంచే చూసి ఆనందభాష్పాలు రాలుస్తోంది సీతాలు - తన మంకుగాడు బ్రతికుంటే ఇట్టాగే వుండేవాడు తనకి అదృష్టం లేదు!

ప్రసాద్ మద్రాసు వెళ్ళాడు ఆఫీసు పని మీద పది రోజుల వరకు తిరిగిరాడు ఇందిరకి ఏమీ తోచడం లేదు

పగలల్లా పుస్తకాలతో కాలక్షేపం బాబిగాడితో ఆడుకోవటం అప్పుడప్పుడు సినిమాలు చూడటం ఇలా సాగిపోతోంది దినచర్య

రమణి పుట్టింటికెళ్ళింది ఇప్పుడు మరి బోర్‌గా వుంది ఇదివరకటిలా సీతాలుతో లోకాభిరామాయణం మాట్లాడాలనిపించలేదు దాన్ని చూస్తేనే అసహ్యంలాంటిది కలుగుతోంది

దాని పని అది చేసుకుపోతోంది సీతాలు ఉదాసీనంగా వుండిపోతోంది ఇందిర

ఆ రోజు రాత్రి ఉన్నట్టుండి బాబిగాడు విరుచుకుపడసాగాడు పాలు తాగడంలేదు వెర్రి చూపులు చూస్తున్నాడు

ఇందిర బెదిరిపోయింది బాబిగాడికి ఏమయ్యింది? భర్త కూడా దగ్గరలేడు భగవాన్! కన్నీరు తెరలు తెరలుగా వ్యాపించింది

ఇంటి వారబ్బాయితో ఆ వీధిలోనే వున్న డాక్టర్‌కి కబురు చేసింది డాక్టరు వచ్చి టెస్ట్ చేశారు

ఇరవై నాలుగు గంటలు దాటితే కాని ఏ సంగతి చెప్పలేనన్నాడు ఖరీదైన ఇంజక్షన్‌లుఇవ్వాలన్నాడు

సుమారు వెయ్యి రూపాయలు ఖర్చు అవుతుందన్నాడు

ఇందిర గుండె జారిపోయింది

తెల్లారేలోపు వెయ్యి రూపాయలు ఎక్కడనుంచి వస్తాయి ఈ సమయంలో రమణి కూడా లేదు! భర్త తన చేతి ఖర్చులకి ఇచ్చిన వంద రూపాయలు మాత్రం ఉన్నాయి అవి కూడా రాత్రి సమయంలో ఇంటికి వచ్చినందుకు డాక్టరు ఫీజు క్రింద సరిపోయాయి భగవాన్ ఇప్పుడెలా?

ఇప్పుడు ఒక ఇంజక్షన్ ఇస్తాను! తరువాత మళ్ళీ వస్తాను అవసరమైతే ఆసుపత్రిలో జాయిన్ చెయ్యాలి!" అంటూ డాక్టరు వెళ్ళిపోయాడు

బాబిగాడు మెలికలు తిరిగిపోతున్నాడు వాడి బాధ ఏమిటో తనకర్థంకాదు

బాధాతప్త హృదయంతో వేగిపోయింది ఇందిర

ఇంటివారిని అడిగి చూసింది వెయ్యి రూపాయలు "కాలేజ్ ఫీజులు అవీ కట్టాం!" మా దగ్గర లేవన్నారు వాళ్ళు

హృదయం బరువెక్కింది ఇందిరకి

ఈ సమయంలో బాబిగాడు కాని ఏమైనా అయితే

తెల్లారగట్ట నాలుగు గంటలకి వచ్చింది సీతాలు

బాబుకేటయిందమ్మగోరూ?' ఆతృతగా అడిగింది ఇందిర దగ్గరగా వెళ్ళి

'ముదనష్టపుదానా నీ ఉసురే కొట్టింది నా బిడ్డకి ముందు బైటికి పో!' అంటూ గట్టిగా కసిరింది ఇందిర

నీలి తెరలు జారాయి సీతాలు ముఖంలో బాబు సుకంగుండాల!' వెయ్యి దేవుళ్ళకి మనస్సులోనే మొక్కింది

ఎన్ని తిట్టినా, అసహ్యించుకున్నా బాబు మంచం దగ్గరే నుంచుంది సీతాలు

ఇందిర కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది తరువాత ఇంటివారి ద్వారా అసలు సంగతి తెలుసుకుంది సీతాలు

వెంటనే తన గుడిసెకి పరుగెత్తింది


మావా! ఇందిరమ్మగోరి బిడ్డకి సుకంనేదు!" అంటూ రంగడి చెవిలో ఏదో చెప్పింది

వెంటనే రంగడు అంగీకరించాడు ఎంత వేగం పరుగెత్తిందో, అంత వేగంగానే తిరిగివచ్చింది

' అమ్మగోరండి పదండి! బాబుని ఆసుపత్రికి తీసుకుపోదాం!' అంది ఇందిరను సమీపిస్తూ

'ఇప్పుడు వెయ్యి రూపాయలెలా వస్తాయే? నా బాబు నాకు ఇక దక్కడు! అంటూ చేతులలో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్వసాగింది ఇందిర

సీతాలు గుండె కరిగిపోయింది అమ్మగోరూ ఇదిగోనండి డబ్బులు!" కొంగుని కట్టి తెచ్చిన డబ్బులు ఇందిర చేతిలో పెట్టింది






ఇందిర కళ్ళు వెలిగాయి. పది వందల రూపాయల నోట్లు అవి.

"ఇంత డబ్బు సితాలుకి ఎక్కడిది? కొంపదీసి ఏ దొంగతనమైనా చెయ్యలేదు కదా! ఈ డబ్బు ఎక్కడ నుంచి ఎత్తుకొచ్చావే జష్టా? మా ఇంటి చుట్టూ పోలీసులు చేరితే అడగక్కరలేదు భాగోతం?" అంది కోపం పడగవిప్పి బుస కొడుతుండగా.

"అమ్మగారూ నా నట్టాంటి దాన్ని కానండి! మా మావ సొంత రిక్షా కొనుక్కుందుకు బేంకి నుంచి అప్పు తెచ్చినాడండి!" అంది సితాలు.

ఇందిర అవాక్కైంది.

బాబిగాడిని తీసి ఎత్తుకుంది సీతాలు. ఇందిర ఇప్పుడు దాన్ని వారించలేదు.

ఇద్దరూ ఆసుపత్రికి చేరుకున్నారు.

ఇంజక్షన్‌లు మందులు అన్నీ పడిన తరువాత బాబు మనుష్యులలో పడ్డాడు.

మర్నాటి సాయంత్రానికి బాబిగాడి జబ్బు తగ్గుముఖం పట్టింది.

హమ్మయ్య అనుకుంది ఇందిర.

సీతాలు ముఖంలో కోటి దీపాలు వెలిగాయి. "బాబుకి ఇంకేం ఫరవాలేదు!" అనుకుంది.

నాలుగు రోజుల తరువాత కేంప్ నుంచి వచ్చాడు ప్రసాద్.

సంగతంతా వివరించింది ఇందిర భర్త ప్రసాద్‌కి.

"ఇందూ ఇప్పటికైనా గ్రహించావా సీతాలు గొప్పదనాన్ని?"

"ఒకనాడు యాభై రూపాయలివ్వడానికి నిరాకరించావు దానికి. కాని ఇప్పుడు ఏం జరిగింది?" భర్త తనని సూటిగా ప్రశ్నిస్తూ వుంటే కుంచించుకుపోయింది ఇందిర.

"నిజమే!" తను ఒకనాడు సీతాలు ఆపదలో ఆదుకోలేక పోయింది. కాని ఇప్పుడు సీతాలు తన బిడ్డని బితికించింది. ఎవరిది పెద్ద మనసు?"

పశ్చాత్తాపంతో ఇందిర హృదయం దహించుకుపోసాగింది.

బాబిగాడు మళ్లా ఆడుకుంటున్నాడు.

ఆ రోజు ప్రసాద్ఇంట్లోనే వున్నాడు. ఒంట్లో నలతగా వుండి సెలవు పెట్టాడు.

బాబిగాడిని భర్తకి అప్పగించి ఎక్కడికో వెళ్లింది ఇందిర.

"ఎక్కడికి వెళ్లింది చెప్మా?" అనుకున్నాడు ప్రసాద్ ఏదో పుస్తకం తిరగేస్తూ.

ఇంతలో ఇందిర హడావుడిగా వచ్చింది. "ఏమండీ ఓ గుడ్ న్యూస్!" అంది ఉత్సాహంగా.

ప్రశ్నార్ధకంగా చూశాడు ప్రసాద్.

"నాకు కాన్వెంట్‌లో టీచర్ జాబ్ దొరికింది. ఈ మధ్యనే అప్లికేషన్ పెట్టాను. ప్రిన్సిపాల్ నన్ను రమ్మని కబురు చేసింది. రేపు జాయిన్ అవుతున్నాను!" అంది.

ఆనందంతో ప్రసాద్ కళ్లు చెమర్చాయి. "నువ్వు ఉద్యోగానికి వెళ్తే బాబిగాణ్ని ఎవరు చూస్తారు?"

"సీతాలు!"

"వాట్?"

"అవునండి సీతాలుది దెబ్బతిన్న హృదయం. అందుచేత బాబిగాడిని కంటికి రెప్పలా చూస్తుంది! ఆ నమ్మకం నాకుందండి! నాదీ తల్లి మనసేనండీ!"

ఇందిర నేత్రాలు అశ్రువులను స్రవించాయి.

ఇంతలో సీతాలు అటు వైపుగా వచ్చింది.

"సీతాలూ ఇలారా!" పిలిచింది ఇందిర. సీతాలు నెమ్మదిగా వచ్చి నిలుచుంది.

"సీతాలు నాకు ఉద్యోగం వచ్చింది. బాబిగాడిని నువ్వే చూడాలి! ఈ నెలనించి నీకు మరో పాతిక రూపాయలు జీతం పెంచుతున్నాను!" అంది ఇందిర.

"అమ్మగోరూ!" ఆశ్చర్యపూరిత మనస్కురాలై అలా చూస్తూ వుండిపోయింది సీతాలు.

"అవును సీతాలూ నీది చాలా పెద్ద మనసు! ఒకనాడు నీ బిడ్డకి జబ్బు చేస్తే ఆదుకోలేకపోయాను. కాని ఈనాడు నా బిడ్డని నువ్వు బ్రతికించావు! ఔన్నత్యం నీది సీతాలూ! నీది!"

"ఇదిగో బాబిగాడు! వీడిలోనే నీ బిడ్డని చూసుకో!" అంటూ బాబిగాడిని సీతాలుకి అందించిందియిందిర.

"అమ్మగోరిది దొడ్డ మనసు!" అనుకుంది సీతాలు బాబిగాడిని ఎత్తుకుంటూ.

దాని కన్నుల నుండి వెచ్చని నీటి బిందువులు జారి బాబిగాడి ఒంటిని తడిపాయి. □

# ఇ·వేమన·పద్యాలు




స్త్రీలును పురుషులు తమలో
నాలని మగడని నమ్మి యనుభవ వశులై
చాలగ భ్రమియింతురు
వీలుగ తమ పుట్టు చావు వెదుకరు వేమా